

ఎం ఎల్ సిగా ఎన్నికైన నెలికంటి సత్యం నల్లగొండలో వాకింగ్ చేస్తుండగా రిటైర్డ్ ఎంప్లాయిస్, వాకింగ్ మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి




### సన్నరకం ధాన్యం అమ్మకానికి అవస్థలు....

# ఉరుములతో రైతన్న పరుగులు!

**ప్రజా పక్షం/ హాలియా:** ఆరుగాలం శ్రమించి ఎన్నో వ్యయప్రాయసల కోర్చి కష్టపడి పండించిన పంటను సకాలంలో అమ్ముకోలేక రైతులు పడుతున్న అవస్థలను చూసి.... కరుణించాల్సిన ప్రకృతి సైతం కనికరం లేకుండా కాలు దువ్వడంతో... అన్నదాతలు నిద్రాహారాలు మాని నోటి దాకా వచ్చిన పంటను కాపాడుకునేందుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ప్రయత్నం విఫలమవుతుందనే చెప్పాలి. అధికారుల మధ్య సమన్వయ లోపం... ఎక్కడ ఏ పంటలు ఎంత మొత్తంలో సాగు చేశారో లెక్క కట్టని అధికారులు అవసరం ఉన్న ప్రాంతాలలో అవసరం లేని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రస్తుత రబీ పంట చివరిదశకు చేరుతున్న తరుణంలో అకాలంగా కురుస్తున్న వడగండ్లు రైతులను తీవ్ర నష్టానికి గురిచేస్తున్నాయి. ప్రస్తుతం నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని అనుముల మండలంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొత్తం కూడా దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసేవే కావడం గమనార్హం. పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనుముల మండలంలో ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో రామడుగు, రాజవరం కేంద్రాలలో సన్నరకం దాన్యం కొనుగోలు చేసేవి ఏర్పాటు చేశారు. మిగిలిన నాలుగు కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ రబీలో సన్నరకం ధాన్యాన్ని ఎక్కువ సాగు చేయాలని పిలుపునిచ్చింది. దీనికి అనుగుణంగా దాన్ని కొనుగోలు ఏర్పాటు చేయాల్సిన





అధికారులు ఇటు డిఆర్డిఏ, అటు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఒక మండలంలోని 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో కేవలం పిఏసిఎస్ ఆధ్వర్యంలో రెండు కేంద్రాల్లో మాత్రమే సన్నరకం దాన్యం కొనుగోలు చేస్తున్నారు. దీనినిబట్టే అధికారుల మధ్య ఉన్న సమన్వయం ఏ పాటిదో ఇట్టే అర్థమవుతుంది. డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో 10 కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో ఒక్కటి కూడా సన్న రకం దాన్యం కొనుగోలు చేసేది లేకపోవడం గమనించదగ్గ విషయం. భారీ మొత్తంలో సాగు చేసిన సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదే విషయమై డిఎం సివిల్ సప్లై అధికారి హరీష్ కుమార్ వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని చేశారో పూర్తిస్థాయి సమాచారం తీసుకొని వెంటనే అవసరం ఉన్న ప్రాంతాలలో సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.



## జ్యోతిబాపూలే ఈ గడ్డపై పుట్టడం మన అదృష్టం

**ప్రజాపక్షం/యాదాద్రి :** మహనీయులైన మహాత్మా జ్యోతిబాపూలే ఈ గడ్డపై పుట్టడం మన అందరి అదృష్టం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని జగదేవ్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు రావొద్దు : సిపిఐ



**ప్రజాపక్షం/ నాంపల్లి:** ధాన్యం కొనుగోలు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా, రైతులకు అన్ని వసతులు కల్పించి ధాన్యం కొనుగోలు ను సజావుగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజాచారి అధికారులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సోదన బోయిన రమేష్, మరియు రైతు సంఘం కన్వీనర్ నేతల రాజు, సహాయ కార్యదర్శి ఊరు పక్క వెంకటయ్య, కానుగుల మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య ప్రాధాన్యత చాటిచెప్పిన మహనీయుడు జ్యోతిబా పూలే

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సమాజంలో విద్యకు చాలా ప్రాముఖ్యత ఉందని చాటి చెప్పిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం పూలే 199వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన వేడుకల్లో మాట్లాడారు. ఆనాటి కాలంలో అస్పృశ్యత, లింగ వివక్షత ఎక్కువగా ఉండేదన్నారు. దీనిని నిర్మూలించేందుకు జ్యోతీరావుపూలే ఎంతో కృషి చేశారని, వితంతువులకు పునఃవివాహం చేయకుండా అడ్డుపడ్డ వారిని వారించి వారిలో కూడా ఆత్మస్థైర్యం పెంపొందేలా సాధికారిత సాధించేలా చేశారన్నారు. మహిళలు కూడా చదువుకుంటనే సమాజం బాగుపడుతుందని తనతో పాటు భార్య సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయురాలుగా పని చేసి అనేక మంది మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెట్‌ను ఉపయోగించి చదువులు చెప్పడం జరుగుతుందన్నారు. తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన, మహిళలకు విద్యను అందించడం ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని మహాత్మజ్యోతిరావు పూలే గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి నర్సింహ, అదనపు కలెక్టర్ పర్స రాంబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వి రామారావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలో సుధాకర్ గ్రూఫ్ ఆఫ్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన 10 చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో సుధాకర్ గ్రూఫ్ ఆఫ్ కంపెనీ మొదటి నుండి ముందు వరుసలో నిలిచిందన్నారు. సూర్యాపేట పట్టణానికి వివిధ పనులపై అనేక మంది వచ్చిపోతారని వేసవిలో దాహాన్ని తీర్చుకునేందుకు ఇబ్బందులు పడుతారని వారి ఇబ్బందులను గుర్తించి ఉచిత చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గ్రూఫ్ ఆఫ్ కంపెనీస్ చీఫ్ అకౌంటెంట్ శర్మ, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.



## కొనుగోలు సెంటర్ ఏర్పాటు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం మాల్ మార్కెట్ చైర్మన్ దంతం అలివేలు సంజీవరెడ్డి, తాసిల్దార్ బి శ్రీనివాస్. ఎంపీడీవో సి మున్నయ్యతో కలిసి ధాన్యం కొనుగోలు సెంటరు ప్రారభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రావు, మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి ఉన్నారు.

## గూడ మధుసూధన్‌గౌడ్ విగ్రహావిష్కరణ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో శుక్రవారం గూడ మధుసుధన్‌గౌడ్ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్యగౌడ్ పాల్గొని మధుసుధన్‌గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పాండరి, మండల పార్టీ అధ్యక్షులు ఖలీల్, మాజీ జెడ్పిటిసి రామ కృష్ణారెడ్డి, లైన్స్‌క్లబ్ అధ్యక్షులు రాజాబోస్, ఐలయ్య, మల్లయ్య, మహేష్, మల్లయ్య, బిక్షం, ఐలయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సన్న బియ్యం పంపిణి దేశంలో చారిత్రాత్మకత సృష్టించిందని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మైనంపాటి అశ్విన్‌రెడ్డి, చెన్నమనేనిపల్లి మాజీ సర్పంచ్ మైనంపాటి వెంకట్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెన్నమనేని పల్లిలో వారు రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి వలన పేద ప్రజలు కూడా నాణ్యమైన భోజనాన్ని చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మల్లేష్‌యాదవ్, డీలర్ భీంసింగ్, తిరుపతి, కొండల్, లోకేష్, బత్తుల సైదులు, నర్సింహా, అంజయ్య పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలపై అప్రమత్తం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** విద్యార్థులు చెడు వ్యసనాలపై అప్రమత్తంగా ఉండాలని యాంటి నార్కోటిక్ సోల్జర్ , ఇంపాక్ సర్టిఫైడ్ ట్రైనర్ , మోటీవేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలం పరిధి చెర్వుగట్టు లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అండ్ జూనియర్ కాలేజిలో అవగహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా విద్యార్తులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు గోల్ సెట్టింగ్ పై అవగాహన ట్రైనర్ బింగి శ్రీనివాస్ సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు దరావత్ బాళోజి, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# ఉపాధి కూలీలకు వేసవి భత్యం ఇవ్వాలి

**ప్రజాపక్షం/చిట్యాలః** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వేసవి భత్యం వెంటనే అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేసవి భత్యాన్ని గత మూడు సంవత్సరాలుగా నిలిపి వేసిందని, వేసవి ఎండను సైతం లెక్కచేయకుండా కష్టపడుతున్న కూలీలకు భత్యాన్ని ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తూ కూలీల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో నిధుల కోత విధించడం దారుణమని, గతం కంటే సగానికి కేంద్ర బడ్జెట్ కేటాయింపులు చేయడం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, గత 7, 8 సంవత్సరాల నుండి కూలీలకు పనిముట్లు ఇవ్వడం లేదని మౌలిక సదుపాయాలు టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మంచినీళ్ళు కల్పించడంఓ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఐలయ్య విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, నాయకులు ఏర్పుల దామోదర్, ఆనగంటి అలివేలు, ఏర్పుల సైదమ్మ, మోర ఇందిర, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## మాధగోని లక్ష్మమ్మకు ఎమ్మెల్సీ సత్యం నివాళులు



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు రిపోర్టర్ మాధగోని బిక్షం,ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మాధగోని మారయ్య తల్లి మాధగోని లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రత్తుపల్లి గ్రామంలో మాధగొని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్గూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు సూరిగి చలపతి, గీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, మండల కార్యదర్శి చాపల శ్రీను, ఈదుల కంటి కైలాస్, నలపరాజు వెంకన్న, బొలుగూరి వంశీ, చాపల విప్లవ్, చిర్రగోని శంకర్ ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని తెలంగాణ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి 1 కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం తమ 15నెలల పాలనలో రూ.50వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల పాలు కాకుండా వారికి మద్దతు ధర లభించేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను తీసుకవచ్చి క్వింటాకు రూ. 2320లు(సన్నాలకు), అదనంగా రూ.500 బోనస్, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2300లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పిసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, మాజీ ఎంపిటిసి చింత కేశవులు, సిసి సునీత, తండు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మార్కెట్ యార్డు, అరూర్, వెముల కొండ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉందన్నారు. రైతు రుణ మాఫీ ఏక కాలం లో చేశామని, గత ప్రభుత్వం 10 ఇళ్లు అధికారంలో ఉన్నా రుణ మాఫీ చెయ్య లేదన్నారు. తెలంగాణ దేశంలోనే అత్యధిక వరి పంట పండించే రాష్ట్రంగా అవతరించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యానికి బోనస్ కూడా ఇస్తున్నారు రైతులు సన్న బియ్యం పండించాలని కోరారు ఎమ్మెల్యే కుంభం. కోటి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసిందని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించామని అన్నారు. ఎన్నడూ లేని విధంగా రైతులు తమ ధాన్యం అమ్మిన మూడో రోజే ధాన్యం తాలుకు డబ్బులు వారి ఖాతాల్లో జమ చేశామని అన్నారు. వలిగొండ మార్కెట్ యార్డ్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో వీడియో కాల్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంభాషించారు. నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం భోజనాన్ని లబ్ధిదారుల నివాసాలలో భోజనం చేసినట్లు ఆయన మంత్రి దృష్టికి తెలిపారు.



## యువత క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/మోటకొండూరు :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలలో నైపుణ్యం పోందుతూ ఉత్సహంగా పాల్గోనాలని మోటకొండూరు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ చామల పౌండేషన్ చామల భాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తున్నట్లు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ పేర్కొన్నారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చామల భానుచదర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 12 నుండి 18 వరకు ఉంటుందని, టోర్నమెంట్ 20 నుండి 27 వరకు ఈ క్రీడలు కొనసాగుతాయని గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి, చామల సురేష్ రెడ్డి, గంధమల్ల శ్రీకాంత్, గోగికార్ సంపత్, కర్రె ప్రవీణ్, బచ్చపు రవి, భీమార్జున్, గోగికార్ సంజయ్, మహమ్మద్ ఇర్ఫాన్, బొజ్జ అవినాష్, దేవరకొండ మణి, దేవరకొండ కార్తీక్, గంజి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీలో ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో 10మందికి మంజూరైన 3లక్షల 63వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం చండూరు మున్సిపాలిటీ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకటేశ్ యాదవ్ , మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, పార్టీ నాయకులు సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, కారింగు రాంమూర్తి, భూతరాజు దశరథ , బెల్లం కొండ శేఖర్ ,పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేశం , బోడ వెంకటేశం , రాపోలు ప్రభాకర్ ఇరిగి శంకర్ గండు రమాదేవి , ఇరిగి వెంకటేశం , బొమ్మగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'గావ్ చలో బస్తీ చలో' అభియాన్



**ప్రజాపక్షం/చండూరుః** భారతీయ జనతా పార్టీ తలపెట్టిన గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చండూరు మున్సిపాలిటీలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆద్వర్యంలో పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పార్టీ నాయకులతో కలిసి సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద ముస్లీం కుటుంబాలను కలిసి వక్స్ బోర్డు అంశం పై అవగాహన కోసం చర్చించారు.అనంతరం పార్టీ సీనియర్ నేతలు పాల్వాయి సత్యనారాయణరెడ్డి మంచుకొండ చిన్న బిక్షమయ్యలను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం , జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, సోమ శంకర్ ,కోమటి ఓంకారం , చిట్టిప్రోలు వెంకటేశం పాల్గొన్నారు.

## బీమా చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్ల-పల్లి:** బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన బోదాసు అలివేలు అనారోగ్యంతో మరణించడంతో నామిని అయిన బోధ సత్యనారాయణకు టిజిబి అంగడిపేట బ్రాంచ్ మేనేజర్ షేక్ షమేమ్ భాష రెండు లక్షల రూపాయల చెక్కును శుక్రవారం బ్యాంకులో అందజేశారు. పిఎంజెజెబివై ఇన్సూరెన్స్ సంవత్సరానికి 436 రూపాయలు చేయడం వలన ఖాతాదారులు మరణించడం తో నామినీకి చెక్కు అందజేయడం జరిగిందని మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఆనంద్, క్యాషియర్ మనోజ్ ,చల్ల కృష్ణ ,బ్యాంకు మిత్ర చిత్రాల మల్లికార్జున్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# ఫూలే జీవితం నేటి తరానికి ఆదర్శం




**ప్రజాపక్షం/తుంగతుర్తి:** సమాజంలో సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడు జ్యోతిరావుపూలే అని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పూలే 199వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంత్రిప్రగడ అనురాధకిషన్ రావు, పట్టణ అధ్యక్షులు ఉప్పల రాంబాబు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** అందరికీ చదువు సమాన అవకాశాలు కావాలని జీవితాంతం పోరాడిన గొప్ప మహనీయుడు జ్యోతి రావ్ ఫూలే అని భువనగిరి నియోజకవర్గ శాశనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి కార్యక్రమాన్ని సాయిని యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, సామాజిక ప్రజాసంఘాల నాయకులు సిర్పంగి స్వామి పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మహాత్మజ్యోతిరావుపూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పి రాంబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులుతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ ఎం కిరణ్, డిఇ సత్యారావు, టిపిఓ ఉయ్యాల సోమయ్య, శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టిపిఎస్ శశికుమార్ పాల్గొన్నారు.

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా కేంద్రంలోని మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కారిముల్లా జావెద్ బేగ్, బద్దం విష్ణు, నాగుల వాసు, సందీప్, పిడమర్తి శంకర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బీబీనగర్ మండల కేంద్రంలో పోచంపల్లి చౌరస్తా వద్ద వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు వంగం వంగరి పరంకుశం, బుర్రి బాలచందర్ గౌడ్, పిట్టల అశోక్, కాల్స్ సత్యనారాయణ గౌడ్, బండారా ఆగమయ్య గౌడ్, మన్నే బాలరాజ్, ఎర్రబోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం చండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చండూరు ,గట్టుప్పల ఎంపిడిఓలు బండారు యాదగిరి , మాధవరెడ్డిలు అధికారులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.







**ప్రజాపక్షం/చండూరు:** అంటరాని తనాన్ని ఖండించి అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త నవయుగ వైతాళికుడు మహాత్మాజ్యోతిరావు పూలే అని కాంగ్రేస్ పార్టీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్, కోడి గిరిబాబు, సంకోజు బ్రహ్మం , భూతరాజు దశరథ , కల్లెట్ల మారయ్య, పన్నాల లింగయ్య, రాంమూర్తి , మల్లేశం , ఇరిగి వెంకటేశం ,తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ భవన నిర్మాణ దాత గుండ్రెడ్డి రామలింగారెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ బోయపల్లి రాజు, కె యాదయ్య, కె. శివకోటి, వినోద్ కుమార్ పాల్గొన్నారు.


**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** బడుగు,బలహీన వర్గాల ఆశా జ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండలంలో పలువురు ఘన నివాళిలు అర్పించారు. శుక్రవారం మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఉమేష్‌కుమార్,ఎంపివో సుధాకర్, కార్యాలయ సిబ్బంది, అధేవిధంగా స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహాశీల్దార్ రామకకృష్ణ , ఆర్ఐ తరుణ్‌కుమార్, భవాని, కార్యాలయ సిబ్బంది తదితరులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే గొప్ప సంఘసంస్కర్తయని ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.



**ప్రజాపక్షం/డిండి;** డిండి తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తహశీల్దార్ అంబటి ఆంజనేయులు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ రాగ్యానాయక్, ఆర్ఐ నర్సింహా, జూనియర్ అసిస్టెంట్‌లు శివ, శ్రీను, వెంకటయ్య, నరేందర్, కంప్యూటర్ ఆపరేటర్లు రామకృష్ణ, లోకేష్, నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలైన అందరికీ విద్య ,ఉపాధి ,ఆత్మగౌరవం, సామాజిక న్యాయం సాధించేందుకు పాలకులు చర్యలు చేపట్టాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు లోడంగి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు.పూలే 199వ జయంతి సందర్భంగా నల్లగొండ సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలదండలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లను 42 శాతానికి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, గీత పని వారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు వీరస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గాదపాక రమేష్ ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గాదపాక సూర్య తేజ, ముండ్ల ముత్యాలు,పండరి, సుజాత, విజయ మాధవి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** మహాత్మజ్యోతిరావు పూలే 199వ జయంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సిరికొండ అజయ్, పల్లె గోపి, రాంబాబు, మట్టయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మహాత్మ జ్యోతిరావ్ పూలే చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలనీ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ,మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతీ





రావ్ పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఓసీ,యస్సీ, యస్టీ,బీసీ,మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, బోడ స్వామి మాల, మిడి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలపహాడ్ చంద్రా రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.






**ప్రజాపక్షం /భువనగిరి రూరల్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించు కెసిఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, జిల్లా నాయకులు రాకల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, పట్టణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సమ సమాజ స్థాపనకు, అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళల విద్యా హక్కు కుల వ్యవస్థ నిర్మూలన కోసం మహాత్మ జ్యోతిరావు పూలే జీవితాన్ని త్యాగం చేసి మార్పు కోసం నిరంతరం పోరాటం చేసి జీవితాన్ని త్యాగం చేశారని మహనీయుల ఆశయాలను సాధించాలని పోచంపల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కొండమడుగు రాజు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ విగ్రహాల స్థాపన వ్యవస్థాపక అధ్యక్షుడు కొండమడుగు ఎల్లస్వామి, అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులు కొండమడుగు స్వామి, పవర్ యువజన సంఘం అధ్యక్షులు కొండమడుగు కుమార్ పాల్గొన్నారు.





## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/అనంతగిరి:** శ్రీ అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం అఖిల భారత అయ్యప్పదీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప కృప అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, బాలు నాయక్, దేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య పాల్గొన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండలంలోని అజ్మీరతండాలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ. 5లక్షలతో చేపట్టిన సిసిరోడ్డు పనులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మవతి సహకారంతో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్షయ్, ఆ పార్టీ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వర్ రావు, నాయకులు వీరయ్య, రమేష్ పాల్గొన్నారు.

## కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణరెడ్డి

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వర్ రావు అధ్యక్షతన ఎన్నికైన లక్ష్మీనారాయణరెడ్డితో పాటు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఉయ్యాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి కృష్ణ, జాయింట్ సెక్రటరిగా ఎండి నయీం, లైబ్రరరి సెక్రటరిగా కరిముల్లా, ట్రెజరర్‌గా కోడూరు వెంకటేశ్వర్ రావు, స్పోర్ట్ అండ్ కల్చరల్ సెక్రటరిగా బండారు రమేష్ బాబు, మహిళ ప్రతినిధిగా ధనలక్ష్మీ, ఈసి మెంబర్లుగా ఎన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, యడపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్, మార్, కె మురళిలతో ప్రమాణస్వీకారం చేయించారు.



# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య




**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పిఎంశ్రీ జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, మధ్యాహ్నం ఉచితంగా భోజనం, ఉదయం రాగిజావ అందిస్తుందని చెప్పారు. ఈ విషయాలను ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ముస్లిం బజారులో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను తమ హైస్కూల్‌లో చేర్పించాలని కోరారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో బోధన చేయడంతో పాటు సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, విశాలమైన తరగతి గదులు, క్రీడామైదానం, తాగునీటి సౌకర్యం, డిజిటల్ బోదన జరుగుతుందని చెప్పారు. 202526 విద్యా సంవత్సరంలో పిల్లలను బడిలో చేర్పించుకునేందుకు ముందస్తు అడ్మిషన్లు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ శ్రేణులు మరియు అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యాన్ని కొంటున్నామని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపిపిలు బిక్కునాయక్, గోవింద్‌యాదవ్, మాజీ జడ్పిటిసి బాలునాయక్, హరికృష్ణ, పాపానాయక్, యాదయ్య, సురేందర్, నారాయణ, రంజా, శ్రీనయ్య, ఇద్దయ్య, వెంకన్న, చెన్నకేశవులు, సాయన్న, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, సోమని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు, హేమ్లా నాయక్, జైపాల్, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరి:** తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ లో ఏఐకెఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ సభ పతాకాన్ని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా భారత రైతాంగాన్ని స్వాతంత్ర ఉద్యమంలో ముందుకు నడిపించిన మార్గదర్శి అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న ఉత్తర్ ప్రదేశ్ లక్నోలో ఏర్పడింది అని అన్నారు. స్వామి సహజానంద సరస్వతి, ఎన్.జి.రంగా, పుచ్చలపల్లి సుందరయ్య, నేతృత్వంలో ఏర్పడి తెలంగాణలో సాయుధ రైతాంగ పోరాటం మహారాష్ట్రలో వర్లి ఆదివాసుల పోరాటం బెంగాల్లో తేబాగా పోరాటం కేరళలో వున్న ప్రవాయిలార్ అనేక పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి చంద్రారెడ్డి, భువనగిరి పిఏసిఎస్ డైరెక్టర్ దయ్యాల నరసింహ, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి మదపురం రాజు, వడ్డబాయిన వెంకటేశం, ఆర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు

### ఎమ్మెల్యే బాలు నాయక్

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి** : విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన మౌలిక సదుపాయాలు అందించే బాధ్యత ప్రభుత్వాని దేనని దేవరకొండ శాసనసభ్యుడు నేనావతే బాలునాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన సైన్స్ ప్రయోగశాలతో పాటు అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా ప్రభుత్వంలో ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని సంక్షేమ గురుకుల వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం మెరుగైన పౌష్టికాహారం అందించాలని 40 అందించడం జరుగుతుందన్నరు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రమణారెడ్డి , ఎంపీడీవో చంద్రమౌళి ,ఎంఈఓ వెంకటయ్య తహసిల్దార్ శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్కకుంతల మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్ రెడ్డి, తెర సత్యం రెడ్డి ,యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, టి సతీష్ రెడ్డి,బొడియ నాయక్,పిఏసి ఎస్ చైర్మన్ తెర మణిపాల్ రెడ్డి,పాల్వాయి వెంకట్ రెడ్డి , పల్లె సత్యనారాయణ , సహదేవుడు వెంకట్ రెడ్డి , గొర్ల శ్రీనివాస్ యాదవ్ మధుసూదన్ రెడ్డి , చంద్రారెడ్డి కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి , బాలకృష్ణ తదితరులు ఉన్నారు.





## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/మునుగోడు:** చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు గంట నాగేష్ కూతురు వివాహం శుక్రవారం మండలంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగురి నరసింహ, తిరుపారి వెంకన్న, నలపరాజు రామలింగయ్య,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సూరిగి చలపతి, బొమ్మరాబోయిన లాలు,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, చండూరు కార్యదర్శి నలపరాజు సతీష్,మందుల పాండు, పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు,బండమిది యాదయ్య,మాజీ జడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, ఈధులకంటి కైలాష్ ఉన్నారు.

## గావ్‌చలో కార్యక్రమం



**ప్రజాపక్షం/యాదాద్రి** : జాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గావ్ చలో కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాల లేబర్ ఇన్సూరెన్స్, పిఎం కిసాన్ సమ్మాన్ నిది, కరోనా కష్ట కాలం నుండి 2027 వరకు ఇస్తున్న ఉచిత రేషన్, వడ్లకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయడం, గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోది ఇస్తున్న నిధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ జిల్లా కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డి, మండల కన్వీనర్ మెండు భగవాన్ రెడ్డి, జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు శేఖర్ రెడ్డి, జాల గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల శ్రీశైలం, మునిగంటి వెంకటేష్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రాధాన్యం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఆవేస్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశరక్షణలో భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో నూతనంగా ప్రారంభించిన ఎన్‌సిసి కార్యకలాపాలను గ్రూప్ కమాండర్ కల్నల్ స్వాతి కుమార్ శుక్రవారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో సుశిక్షుతులై దేశ రక్షణలో క్యాడెట్లు భాగస్వాములు కావాలని సూచించారు. కల్నల్ వెంకటేశ్వర్లు , కల్నల్ లక్షారెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, ఎన్‌సిసి ఆఫీసర్ డా. మచ్చేందర్ ఉన్నారు.



## వలిగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను, క్వార్టర్స్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికుల కోరిక మేరకు పోలీస్ స్టేషన్‌ను అన్ని విధాలుగా మోడల్ స్టేషన్‌గా తీర్చిదిద్దాలని కోరగా ఆధునికరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎస్సై వి.యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

## వడ్లు కొనేది....ఇచ్చేది.... కేంద్రమే

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : గావ్ చలో... బస్తీ చలో ... కార్యక్రమంలో భాగంగా మండలంలోని అక్కెనపల్లిలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి హాజరైనారు. గ్రామంలోని ఆరోగ్య కేంద్రం, ఐకెపి కేంద్రాలను ఆయన సందర్శించారు. ఐకెపి సెంటర్ ప్రారంభించి రోజులు గడుస్తున్న కాంట పెట్టలేదని, అకాల వర్షాలు కురిస్తే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొరివి శంకర్, రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి పజ్జూరు వెంకట్‌రెడ్డి , ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశీలన

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45వ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బిలి ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు కార్యదర్శులు లోడి వెంకటయ్య, శబ్నవేసు నరసింహారావు, బిజెపి నాయకులు బొజ్జ పవన్ సూర్య, ఎలిమినేటి రమేష్ పాల్గొన్నారు.

## అన్నప్రాసనలు

ప్రజాపక్షం/మర్రిగూడ: రామ్ రెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిన్నారులు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషకాహార లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారేలా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు గర్భిణీస్త్రీలకు ఎత్తులు బరువులు తీసి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ముగ్గురు చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ యశోద, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నజీరా, అంగన్వాడి టీచర్లు శారద, అరుణ, భారతమ్మ పాల్గొన్నారు.



## శాంతియుతంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ హనుమాన్ శోభాయాత్ర లో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా,సమయపాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు .శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే విధంగా నినాదాలు చేయరాదని మత సామరస్యంతో సోదరభావంతో ర్యాలీ నిర్వహించుకోవాలన్నారు.అదే విధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి తప్పుడు ప్రచారాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## చిన్ననాటి మిత్రుల ఆత్మీయ పలకరింపు



ప్రజా పక్షం /హాలియా: తమ చిన్ననాటి స్నేహితుడైన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని హాలియాకు చెందిన వ్యాపారి బూడిద గోవింద్ యాదవ్ శుక్రవారం హాలియాలో ఆకస్మికంగా కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు.మిర్యాలగూడలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో మాచర్ల వెళుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని తన చిన్ననాటి మిత్రుడు హాలియా పట్టణంలో ప్రముఖ వస్త్ర వ్యాపారి బూడిద గోవిందు యాదవ్ ను చూసిన మాజీ ఎమ్మెల్యే ఆగి పలకరించారు. మాజీ ఎమ్మెల్యే ను ఆకస్మికంగా చూసిన గోవిందు ఒక్కసారి సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. అనంతరం గోవిందు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి , బూడిద శ్రీనివాస్ యాదవ్ , దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వల్లమట్ల రెడ్డి ,చెరుపల్లి ముత్యాలు, చింతకాయల శ్రీనివాస్ యాదవ్, చవ్వ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం



ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బోయ గూడెం, రాజవరం గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పిఏసిఎస్ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు, రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్సు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పిఏసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు సత్యం,దేశబాలు నాయక్, ఊడ్డూరి నర్సిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బి వి రమణ రాజు,మాజీ సర్పంచులు నెమలి సునీత కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డు కోసం ఆమరణ నిరాహార దీక్ష





ప్రజాపక్షం/వేములపల్లి; మండల కేంద్రంలో అద్దంకి నార్కట్పల్లి ప్రధాన రహదారి వెంట సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పుట్టల దినేష్ అన్నారు, శుక్రవారం మండల తాసిల్దార్ పుష్పలతకు సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయించాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డుపై ఇప్పటికే అనేకమంది రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు, రహదారి విస్తరణలో భాగంగా ఆనాటి ప్రభుత్వం సర్వీస్ రోడ్డు వేయిస్తానని రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు పనులు చేయించడం లో నిర్లక్ష్యం వహించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించకపోతే మే నెల 1వ తారీఖున తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షా చేస్తానని అన్నారు, ఆయన వెంట బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు నాగరాజు ఉన్నారు.



## రైతులకు అండగా ప్రభుత్వం

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాబ్లా తండా వద్ద పిఏసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, డిసిఏ పత్యానాయక్, సెక్రటరీ రవీందర్‌రెడ్డి, ఏఓ జానకిరాములు, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## పరిపూర్ణ మార్పునకు తాత్విక పునాది జ్యోతిరావు పూలే

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలను ఉపకులపతి ఆచార్య ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. అనంతరం సమ్మిళిత సమాజం శీర్షికతో చైతన్య పరుగును ఆర్‌డిఓ అశోక్‌రెడ్డి, రిజిస్ట్రార్ రవిలు ప్రారంభించారు. యూనివర్సిటీలో నిర్వహించిన ఉత్సవానికి తెలంగాణ బిసి కమిషన్ సభ్యురాలు ఆర్ బాలలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ , వ్యాసరచన, నృత్య పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ కోట కరుణాకర్, ఉత్సవాల చైర్మన్ ఆచార్య అంజిరెడ్డి , కన్వీనర్ డా శ్రీదేవి, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డా మద్దిలేటి , కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా స్లాబులు నిర్మించొద్దు

ప్రజాపక్షం/మర్రిగూడ: ప్రభుత్వ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు అడ్డంగా నిర్మించవద్దని సబ్ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణారెడ్డి సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా విగ్రహాలు నిర్మించొద్దని మండలంలోని మేటి చందాపురం గ్రామ పంచాయితీ ప్రజలు తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతములో జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు స్లాబులు నిర్మించారని రహదారులకు అడ్డంగా, ప్రభుత్వ బిల్డింగు కన్స్ట్రక్షన్‌కు, ప్రజా అవసరాలకు, అడ్డంగా నిర్మించవద్దని గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని వారు తెలిపారు.సబ్ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా వెంటనే గ్రామానికి వెళ్లి వి చారణ జరిపి ఆ ప్రదేశంలో ఎలాంటి నిర్మాణాలు జరపటం లేదని నిర్ధారించడం జరిగిందని. కలెక్టర్ ఆదేశాలు ఉండటంతో ఎలాంటి నిర్మాణాలు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి రవికుమార్ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు పట్టణంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.
సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎండి.సయ్యద్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వలంపట్ల వెంకన్నలు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కారయక్రమంలో వెంకటాచారి, సైదులు, అశోక్, ప్రకాశ్, బుచ్చయ్య, నరహరి, రాములు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/నేరేడుర్ల:** సమాజంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి విద్యావ్యాప్తి కోసం, అంటరానితనం నిర్మూలన, స్త్రీ సమానత్వం కోసం కృషి చేసిన మహాత్మజ్యోతిరావు పూలే ఆయన సతిమణి సావిత్రి బాయి పూలేలకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో జ్యోతిరావుపూలే 199వ జయంతిని బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి నగేష్, బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్ రావు, బిసి స ంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, ఎంఆర్‌పిఎస్ నాయకులు మల్లయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.
**మోతె:** మండల కేంద్రంలో పల్లెల పరివర్తన సోసైటి ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే 199వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ లావణ్య, ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డీనేటర్ ముదిరెడ్డి, సిఆర్‌పిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాలయ్య పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :**హాత్మ జ్యోతిరావు పూలే అనగా వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేశారని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సిరిపోలు వెంకటపతిలు వారి సేవలను కొనియాడారు. శుక్రవారం పూలే 199వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగ సంఘం అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు యాదవ్ జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్ ఉపాధ్యక్షులు వెంకన్న పాల్గొన్నారు.
**పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి:కంచర్ల భూపాల్ రెడ్డి**
జ్యోతిబా పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలనీ కృషి చేయాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పూలె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చీర పంకజ్ యాదవ్,గంథ్రాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి,అభిమన్య శ్రీనివాస్, బక్క పిచ్చయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, లోడంగి గోవర్ధన్,కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమృతయ్య సరోజినీ , గౌసియా, సాయిబాబు ,రాములు, సత్యనారాయణ ,లచ్చిరాం ,వెంకటేశ్వర్లు, శైలజ, కుమారస్వామి, పద్మ, సిఆర్పి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండల కేంద్రంలోని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాపులే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, ఉపాధ్యాయులు గాదేపాక వేలాద్రి, తిరుమణి శ్రీను, ఈ కార్యక్రమంలో పి.పి.ఎల్ జిల్లా అధ్యక్షుడు అకులపల్లి శ్రీను, బక్క అమరేందర్, ఎదుల్ల గిరి, మాజీ సర్పంచ్ అంజయ్య, పూల యాదగిరి ప్రవీణ్, కోటేష్, నాగర్జున, సైదులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.
**ప్రజాపక్షం/దేవరకొండ;** ఆధునిక పితామహుడు బహుజనుల నాయకుడు, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే 198వ జయంతి ఉత్సవాలను దేవరకొండ స్థానిక డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రజా సంఘాలు విహెచ్‌పిఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, మురళి, రాజారావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు, విహెచ్‌పిఎస్ నాయకులు వెంకటాచారి, సైదులు, యేసయ్య, రమేష్ పాల్గొన్నారు.



## ఆడపిల్లల పట్ల వివక్షత చూపించొద్దు

**ప్రజాపక్షం/దేవరకొండ:** ఆడ పిల్లలు ఇంటికి మహాలక్ష్మిలు అని ఆడ పిల్లల పట్ల వివక్ష చూపొద్దని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలోని విష్ణు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పోషణ పక్షోత్సవాలలో భాగంగా పోషణ జాతర అమ్మ పోషణబిడ్డలాలన అన్న అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. 50, 60 సంవత్సరాలకు పూర్వం ఆసుపత్రులు అంతగాలేని సమయంలో 90 శాతానికి పైగా సాధారణ ప్రసవాలు అయ్యేవని, ఆ కాలంలో బాగా కష్టపడి పనిచేసేవారని, ప్రస్తుతం ఎలాంటి శారీరక శ్రమ లేకపోవడం, సాంకేతికత పెరిగినందున అందరూ సిజేరియన్ ప్రసవాల వైపు వెళుతున్నారని అన్నారు. గర్భిణి స్త్రీలు ఎట్టి పరిస్థితులలో సిజేరియన్ ప్రసవాలకు వెళ్లకుండా, సాధారణ ప్రసవం చేయించుకోవాలని, డాక్టర్లు సైతం తల్లి, బిడ్డ ప్రాణాలకు ఇబ్బంది ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ చేయాలని, లేదంటే సాధారణ ప్రసవాలు చేయాలని కోరారు. గర్భిణి స్త్రీలు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. మహిళలు బలంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డలు పుడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్, డా. శాలిని, డా. విజయ, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఏపిడి శారద, హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ నుండి వచ్చిన డా. రష్మి, ఆర్డీవో రమణారెడ్డి, తహశీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపిడివో డానీయల్, దేవరకొండ సూపరిండెంట్ రవినాయక్, ఆలంపల్లి నర్సింహా, డా. వేణుధర్‌రెడ్డి, హరికృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధిశాఖల నుండి అధికారులు తదితరులు హాజరయ్యారు.





## సన్నబియ్యం చరిత్రాత్మకం

**ప్రజాపక్షం/దేవరకొండ;** పేదల కడుపు నింపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని పేదలందరి కోసం బియ్యం పథకం ప్రారంభించామని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మైనంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, సన్న బియ్యం లబ్దిదారులు పులిజాల మానస శ్రీనివాస్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో వడ్డించిన అన్నంను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎంఎల్‌ఏ బాలునాయక్. ఈకార్యక్రమంలో ఆర్డివో రమణారెడ్డి, ఎంపిడివో డానియల్, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, హౌస్సింగ్ డిఈ నాగేశ్వర్, ఏఈ ఈశ్వర్, పిఆర్ డిఈ లింగారెడ్డి, ఏఈ శంకర్, డిటిసిఎస్ శ్రీనివాస్‌గౌడ్, నర్సింహా, గౌతమి, వెంకటయ్య, గోవింద్, బిక్కు, హరికృష్ణ, రాంసింగ్, పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపడమే లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** పేదల కడుపు నింపేందుకే ప్రభు త్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని తెలంగాణ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దాసాయిగూడెంలో మాదాన్ హుస్సేన్ ఇంట్లో రేషన్ బియ్యంతో వండిన భోజనాన్ని ఆయన భుజించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ముదిరెడ్డి రమణారెడ్డి, కట్కూరి మమతా రెడ్డి, సందీప్ రెడ్డి, వెంకన్న నాయక్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, తండు శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

## చెస్‌తో మేధస్సు పెరుగుతుంది



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** చెస్ క్రీడతో మేధస్సు పెరుగుతుందని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రెడ్డికాలనీలో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో నిర్వహిస్తున్న డైమండ్ చెస్ అకాడమి చెస్ సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి సెలవుల్లో చిన్నారులు, విద్యార్థులకు చెస్ క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం ఇటీవల చెస్ క్రీడలో వరల్డ్ నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాదించిన కార్తికేయను అభినందించి సర్టిఫికెట్‌ను అందించారు. కార్యక్రమంలో దామరచర్ల తహసీల్దార్ జవహర్‌లాల్, మాశెట్టి శ్రీనివాస్, మాశెట్టి గీత, మహేష్, చంద్రకళ తదితరులు ఉన్నారు.

## శ్రీను మృతదేహానికి నివాళులు

**ప్రజాపక్షం/ నార్కట్‌పల్లి :** నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన భాశెట్టి శ్రీనివాస్ అలియాస్ వెంకన్న గురువారం రాత్రి చిట్యాల వద్ద జర్గిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో పలువురు ప్రముఖులు , నేతలు ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో నార్కట్‌పల్లి మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస పార్టీ పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, నాయకులు పుల్లెంల అచ్చాలుగౌడ్, దోసపాటి ప్రసాద్, విష్ణు తదితరులు ఉన్నారు.